నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
రంగారెడ్డి
గురువారం 16 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 16, 2023
RANGAREDDY
పేజీలు PAGES : 12

# నేడు రామన్న రాక

## మొయినాబాద్‌లో రోడ్ షోకు హాజరుకానున్న మంత్రి కేటీఆర్



మొయినాబాద్, నవంబర్15 : మొయినాబాద్‌కు నేడు మంత్రి కేటీఆర్ రానున్నారు. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలె యాదయ్యకు మద్దతుగా నిర్వహించనున్న రోడ్డు షోలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఉదయం 11 గంటలకు మొయినాబాద్‌కు చేరుకోనుండగా.. హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై రోడ్‌షో జరుగనున్నది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి కార్తిక్‌రెడ్డి కూడా పాల్గొననున్నారు. రోడ్‌షోకు సంబంధించి పార్టీ నేతలు సర్వం సిద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.



బాధితుడిని పరామర్శిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

## రేవంత్‌రెడ్డి.. ఓ ఫ్యాక్షనిస్టు..

ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతోనే గూండాయిజాన్ని ప్రోత్సహిస్తున్నాడు : మంత్రి మహేందర్‌రెడ్డి

కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడిన బాధితులకు పరామర్శ

9





నవాబుపేట: ప్రచారంలో భాగంగా డోలు వాయిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



ఇబ్రహీంపట్నం రూరల్ : ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

# ఊరూరా.. గులాబీ జాతర

హోరెత్తుతున్న బీఆర్ఎస్ పార్టీ ప్రచారం



చౌదరిగూడ మండలంలో ప్రచారంలో చేస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

- గడపగడపకూ గులాబీ సేన ప్రచారం
- భారీ మెజార్టే లక్ష్యంగా విస్తృత ప్రచారం
- ఊర్లన్నీ చుట్టేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మరోసారి ఆశీర్వదించాలని విన్నపం
- అభ్యర్థులకు నీరాజనం పలుకుతున్న జనం

**బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో** దూసుకుపోతున్నారు. భారీ ర్యాలీలు, సమావేశాలు, సభలు నిర్వహిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. పార్టీ శ్రేణులు గడపగడపకూ వెళ్లి అభ్యర్థుల తరఫున ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రచారానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నది. అభ్యర్థులకు అడుగడుగునా జనం నీరాజనం పలుకుతున్నారు. ఏ ఊరిలో చూసినా బీఆర్ఎస్ ప్రచార హోరు.. చేరికల జోరే కనిపిస్తున్నది. ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యేల సమక్షంలో స్థానిక కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న బీఆర్ఎస్ వెంటే ఉంటూ మరోసారి పట్టం కట్టేందుకు కృషి చేస్తామని చెబుతున్నారు. కాగా, బుధవారం ఇబ్రహీంపట్నం మండలంలోని తులేకలాన్, కప్పాడు, తుర్కగూడ, చర్లపటేల్‌గూడ, కర్ణంగూడ, పోచారం, ఉప్పరిగూడ, ఎలిమినేడు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రచారం చేశారు. అలాగే చౌదరిగూడ మండలంలోని గుంజల్ పహాడ్, జాకారం, వాచ్చతండాల్లో షాద్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, నవాబుపేట మండలంలోని పులుమామిడి, లింగంపల్లి, గుల్లగూడల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రచారం చేశారు.

-న్యూస్‌నెట్‌వర్క్, (నమస్తే తెలంగాణ)

# సడక్ సాఫీగా..

సెంటర్ స్ప్రెడ్..

- రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఇరుకు, గతుకుల రోడ్లే దిక్కు
- స్వరాష్ట్రంలో అద్దంలా రోడ్లు.. వంతెనల నిర్మాణం
- తొమ్మిదిన్నరేండ్లలో జిల్లాలో 2,270 కి.మీ రోడ్ల విస్తరణ
- ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రూ.1,027కోట్లు, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ.1000 కోట్లతో నిర్మాణం

సమైక్య రాష్ట్రంలో ఇరుకు, గతుకుల రోడ్లు, వాగులు, కాలువలపై వంతెనలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. కానీ, తెలంగాణ సర్కార్ మారుమూల గ్రామానికి సైతం మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పిస్తున్నది. వేల కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణం, పాతరోడ్ల పునరుద్ధరణ చేపట్టింది. దీంతో ప్రయాణం సాఫీగా సాగుతున్నది. తొమ్మిదిన్నరేండ్లలో జిల్లాలో 2,270 కిలోమీటర్ల మేర రోడ్లను విస్తరించింది. ఇందుకోసం ఆర్‌అండ్‌బీ శాఖ రూ.1,027 కోట్లు, పంచాయతీరాజ్‌శాఖ నుంచి రూ. వెయ్యికోట్లను వెచ్చించింది.

–రంగారెడ్డి, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ)



# ఎన్నికల బరిలో 54 మంది

- మూడు నియోజకవర్గాల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు
- 17 మంది నామినేషన్ల ఉపసంహరణ..
- అత్యధికంగా ఇబ్రహీంపట్నం నుంచి 28 మంది పోటీ

8వ పేజీలో..